www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023

ఏలూరు

ముగిసిన టిబిఆర్ ట్రోఫీ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఈ నెల 21వ తేదీన ప్రారంభమైన టిబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిబిఆర్ ట్రోఫీ క్రీడలు గురువారంతో ముగిశాయి. ఈ టిబిఆర్ ట్రోఫీ క్రీడల్లో భాగంగా వాలీబాల్‌లో మొదటి స్థానంలో మంచులవారిగూడెం, రెండో స్థానంలో బెడదనురు, మూడో స్థానంలో దొరమమిడి, నాలుగో స్థానంలో గుంజవరం, కబడ్డిలో మొదటి స్థానంలో కోయనాగంపాలెం, రెండో స్థానంలో చింతలగూడెం-ఎ, మూడో స్థానంలో కుక్కునూరు, నాలుగో స్థానంలో చింతలగూడెం -బి, విలువిద్య నాటుబాణంలో మొదటి స్థానంలో కారకాల చిన్న తమ్మిరెడ్డి, రెండో స్థానంలో కొమరం చల్లయ్య రాచూరు, మూడో స్థానంలో గోగుల ప్రకాష్ రెడ్డి అలివెరు, ఆధునిక బాణంలో మొదటి స్థానంలో కూరం పెంటారావు, రెండో స్థానంలో ఎస్.వెంకటేష్, మూడో స్థానంలో జి.ఉదయ్ కుమార్ నిలిచారు.

జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదాం..!

సంతృప్తికరంగా సంక్షేమ పథకాలు

కౌలు రైతులకు రూ.41.64 కోట్ల రుణాలు

నిర్వాసితులకు త్వరితగతిన పునరావాస ప్యాకేజీ

స్పందన పరిష్కారంలో రాష్ట్రంలో జిల్లాకు మెదటిస్థానం

గణతంత్ర దినోత్సవ సందేశంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

అలరించిన సాంస్కృతికి కార్యక్రమాలు, ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్

గృహనిర్మాణశాఖ రూపొందించిన శకటం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలర్పించిన త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లాను అన్నిరంగాల్లో ప్రగతిపథంలో ఉంచేందుకు అందరూ పునరంకితం కావాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. 74వ గణతంత్ర దినోత్సవ సంబరాలు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ప్రగతిపై వెంకటేష్ తన సందేశాన్ని వినిపించారు. పేదలందరికీ సంతృప్తిస్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, వ్యవసాయరంగంతోపాటు నీటిపారుదల, విద్య, వైద్యం, మహిళల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామన్నారు. పేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచడమే నవరత్నాల కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయం ప్రధానంగా ఉన్న జిల్లాలో రైతుకు అన్నివిధాలా వెన్నుదన్నుగా నిలుస్తున్నామని, జిల్లాలోని 540 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఏటా రూ.623 కోట్ల సబ్సిడీతో సాగుకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.

కౌలురైతులకు రూ.41.64 కోట్ల రుణం

రైతు భరోసా సాయంగా లక్షా 94 వేల మంది రైతులకు రూ.223 కోట్లు అందించామని, రూ.ఏడువేల 407 కోట్లు పంట రుణాలుగా అందిస్తున్నామన్నారు. జిల్లాలో 42,139 మంది కౌలు రైతులకు రుణార్హత కార్డులు అందించి, రూ.41.64 కోట్లు సాగుకు రుణాలుగా అందించామన్నారు. ఉచిత వ్యవసాయ బీమా పథకంలో రూ.10.66 కోట్లు పెట్టుబడి రాయితీగా నేరుగా రైతుల ఖాతాలకు జమచేశామన్నారు. ఆక్వాహబ్‌లు ఏర్పాటు చేసేవారికి ప్రోత్సాహకాలను అందిస్తున్నామన్నారు. ఉద్యానవన రైతులకు రూ.40 కోట్లు వివిధ పథకాల కింద రాయితీలుగా అందిస్తున్నామని, ఆరువేల హెక్టార్లలో బిందు, తుంపర సేద్యానికి రూ.41 కోట్లు సబ్సిడీగా అందిస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీని త్వరితగతిన పూర్తిచేసి, నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలిస్తున్నామన్నారు. నిర్వాసితులకోసం రూ.1523 కోట్లతో 32 కాలనీలు నిర్మిస్తున్నామన్నారు. గ్రామ, వార్డ్ సచివాలయాల ద్వారా ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలతోపాటు అడంగల్, 1బి వంటి 545 సేవలు అందిస్తున్నామని, ఇప్పటివరకూ 21 లక్షల తొమ్మిది వేల సేవలందించామన్నారు.

వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద జిల్లాలో రెండు లక్షల 73,867 మందికి పెన్షన్‌ను రూ.2,500 నుంచి రూ.2,750కు పెంపు చేసి జనవరి ఒకటో తేదీ నుండి అందిస్తున్నామన్నారు. మహిళా సాధికారతలో భాగంగా 27,312 డ్వాక్రా సంఘాలకు రూ.1084 కోట్లు రుణాలుగా అందిస్తున్నామని, జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు అదనంగా రూ.109 కోట్లు రుణంగా అందించామన్నారు. వైఎస్ఆర్ ఆసరాలో రూ.330 కోట్లు, వైఎస్ఆర్ చేయూతలో రూ.223.44 కోట్లు అందించామన్నారు. అమ్మఒడి పథకంలో ప్రస్తుత ఏడాది లక్షా 84,249 మంది తల్లుల ఖాతాల్లో రూ.276.36 కోట్లు జమచేశామని, జగనన్న విద్యా దీవెనలో రూ.106.77 కోట్లు, జగనన్న వసతి దీవెనలో రూ.35.12 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు.

నాడు-నేడులో రూ.430 కోట్లు ఖర్చు

జిల్లాలోని 1537 ప్రభుత్వపాఠశాలల్లో నాడు-నేడులో భాగంగా రూ.430.38 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఉపాధి హామీ చట్టంలో జిల్లాలోని 5.58 లక్షల కుటుంబాలకు చెందిన 9.7 లక్షల మంది వేతనదారులకు 120 లక్షల పనిదినాలు కల్పించి, రూ.246 కోట్లు వేతనంగా చెల్లించామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 28వేల మంది పేదలకు రూ.68 కోట్లతో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశామని, ఆరోగ్య ఆసరాలో 22 వేల మంది లబ్దిదారులకు రూ.12 కోట్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఎన్‌సిడి సర్వేలో ప్రతిఒక్కరికీ గుర్తింపు నెంబర్ అందించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. ఆర్‌బికెస్‌కె కార్యక్రమంలో భాగంగా లక్షా 50 వేల మంది బాలలకు పుట్టుకతో వచ్చే లోపాలను సరిదిద్దే శస్త్ర చికిత్సలు, రక్తహీనత నివారణ సేవలందించామన్నారు. జల జీవన్ మిషన్ పథకంలో రూ.600 కోట్లు ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటర్ గ్రిడ్ ద్వారా ఐదు మండలాల్లోని 164 గ్రామాలకు రూ.205 కోట్లతో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, సింగిల్ విండో విధానం ద్వారా 188 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామన్నారు. 580 ఎంఎస్ఎంఇలు రూ.48.65 కోట్ల పెట్టుబడితో స్థాపించి 2,568 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.

మహిళల రక్షణకు ఉద్దేశించిన దిశా చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుండి అందిన విజ్ఞప్తుల మేరకు రూ.28.89 కోట్లతో 766 పనులను మంజూరు చేశామన్నారు. స్పందన దరఖాస్తుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని, స్పందన దరఖాస్తుదారుల వద్దకు అధికారులు స్వయంగా వెళ్లి, పరిష్కారానికి సంబంధించిన ఫొటోను కూడా ఆన్‌లైన్‌లో పొందుపరిచేలా చర్యలు తీసుకున్నామన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఏర్పాటు చేసిన శకటాలు అందరినీ ఆకర్షించాయి. రిపబ్లిక్‌డేను పురస్కరించుకుని వివిధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 247 మందికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సి.పురుషోత్తమ కుమార్, శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీ, ఏలూరు రేంజ్ ఐజి పాలరాజు, ఎస్‌పి రాహుల్ దేవ్‌శర్మ, జెసి పి.అరుణ్ బాబు, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరీ బలరాం, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర, ఉప కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్ఎస్.మూర్తి, ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్ పాల్గొన్నారు.

ఏలూరు స్పోర్ట్స్ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో ప్రజలంతా స్వేచ్ఛా సమానత్వంతో జీవించేందుకు రాజ్యాంగాన్ని నిర్మించుకుని జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఏలూరు జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో, అమీనాపేట సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ స్కూలులో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను పరిరక్షించుకుంటూ ప్రజలంతా శాంతిసౌభ్రాతృత్వాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాక్షించారు. ప్రజలంతా ఐక్యంగా దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళల రక్షణకు నిత్యం ఎంతో కృషి చేస్తుందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన మిఠాయిలు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ర్యాలీ చేస్తున్ననేతలు

బిజెపి ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలపై

అన్నదాతల ఆగ్రహం

అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏలూరులో ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ

మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలి

రైతుల రుణాలు మాఫీ చేయాలి

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు వద్దేవద్దు

సభలో నేతల డిమాండ్

ఎడ్లబండ్ల ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు

బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఏలూరులో అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాతలు కదం తొక్కారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద నుండి ప్రారంభమై పాత బస్టాండ్, జ్యూట్ మిల్లు సెంటర్ మీదుగా ఫైర్‌స్టేషన్ వరకూ కొనసాగింది. అయితే కలెక్టరేట్‌కు వెళ్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంపై ఆయా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌లి అధ్యక్షత నిర్వహించారు. ఈ సభలో రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎర్నేని నాగేంద్రనాథ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు డేగా ప్రభాకర్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, బికెఎంయు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ బాషా, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి తలారి ప్రకాష్, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ, జిల్లా కన్వీనర్ కె.అప్పారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దేశ రైతాంగాన్ని మోసగించిందని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి రైతులకు వ్యవసాయాన్ని దూరం చేసే కుట్రలు చేస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల ప్రమాదం తొలగిపోలేదని ఆందోళన వ్యక్తంచేశారు. నేడు రైతు తన మునుగడ కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు రాయితీలు, రుణమాఫీలు చేస్తున్న మోడీ ప్రభుత్వం రైతు రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయం నష్టాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళా తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి దేశవ్యాప్తంగా రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పండిస్తున్న పంటలకు కనీస ధరలు రాక నష్టపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతులకు అందడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి ఆ ధరల అమలకు చట్టం తేవాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతుల పాలిట ఉరితాళ్లుగా మార్చొద్దని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలకు పరిహారాలు చెల్లించాలని, రైతులు బనాయించిన అక్రమ పోలీస్ కేసులు ఎత్తివేయాలన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా మరో రైతు ఉద్యమానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే మోడీ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం (అన్నే భవనం), ఎపి రైతు సంఘం (స్ఫూర్తి భవనం), ఎపి కౌలు రైతుల సంఘం రైతాంగ సమాఖ్య, రైతు కూలీ సంఘం, ఐఎఫ్‌టియు, సిఐటియు, ఎఐటియుసి, ఏజెన్సీ గిరిజన సంఘం, ఎపి మహిళా సమాఖ్య, పిడిఎస్‌యు, ఐఎఫ్‌టియు(న్యూ) విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు మన్నవ కృష్ణ చైతన్య, పి.కిషోర్, రాజనాల రామ్మోహనరావు, బి.సోమయ్య, ఉప్పు మురళీకృష్ణ, యర్రా శ్రీనివాసరావు, బి.జగన్నాథం, పి.ఆదిశేషు కాకర్ల శ్రీను, కట్టా భాస్కరరావు, గండి రాజా, సున్నా వెంకటరావు, కోరాడ అప్పారావు, జొన్నకూటి వెంకటేశ్వరరావు, ముప్పిడి శ్రీనివాసరావు, దత్తు, వెంకటరత్నం, భీమేశ్వరరావు గడసాల వెంకటరమణ, కొండేటి బేబీ షేక్ కాలేశా, ఎం.విజయ, సాలి రాజశేఖర్, బండి నాగేశ్వరరావు, మీసాల రమణ, మీసాల సురేష్, గురుమూర్తి, కె.నాని, ఎం.క్రాంతి, ఎల్.శివ, పి.పెంటయ్య, యాతం హరిబాబు, వి.సాయిబాబా, జి.గోపి, కోలా భాస్కరరావు, గేదెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హక్కులను హరించే జిఒ1 రద్దు చేయాలి

జిల్లాలో పలుచోట్ల నిరసనలు

ఆందోళన చేస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు

రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తూ సిఎం జగన్ తీసుకొచ్చిన జిఒ నెంబర్ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రజాస్వామిక హక్కులను హరించే జిఒ1ని రద్దు చేయాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, పాలకులు ప్రజల స్వేచ్ఛను హరించే విధానాలు వీడాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యువి, సిపిఐ జిల్లా కార్యదర్శి మండవ కృష్ణ చైతన్య, జిల్లా నాయకులు డేగా ప్రభాకర్, సిపిఎం ఏలూరు కార్యదర్శి పి.కిషోర్, టిడిపి నాయకులు దాసరి ఆంజనేయులు, ఎఐకెఎంఎస్ నాయకులు తలారి ప్రకాష్ ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ-షాల ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే విధంగా తన విధానాలను అమలు చేస్తుందని, అదే బాటలో సిఎం జగన్ కూడా ప్రజల హక్కులను హరించే జిఒ1ని తీసుకొచ్చారని విమర్శించారు. వారు చేస్తున్న తప్పులను ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి ఈ జిఒ ఉపయోగపడుతుందని వారు విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో తమ నిరసన వ్యక్తం చేసేందుకు, తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి, ర్యాలీలు, సభల నిర్వహణకు రాజ్యాంగంలో వెసులుబాటు కల్పిస్తూ అనేక అంశాలు పొందుపరిచారని, కానీ ఆ రాజ్యాంగంలో ఉన్న హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన ఈ జిఒను రద్దు చేయకపోతే ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అర్.లింగరాజు, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, బి.సోమయ్య, పివి.రామకృష్ణ, నగర నాయకులు బి.జగన్నాథ రావు, జె.గోపి, పి.ఆదిశేషు, జి కోటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు శ్రీనివాసరావు, అప్పారావు, వీరి నాయుడు, ఐఎఫ్‌టియు నాయకులు బండి నాగేశ్వరరావు, కోరాడ అప్పారావు, గడసాల వెంకటరమణ, పిడిఎస్‌యు నాయకులు కె.నాని, ఎం.క్రాంతి, ఎల్.శివ పాల్గొన్నారు.

చింతలపూడి : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయని, మతోన్మాద శక్తులు బలపడటం దేశానికి నష్టదాయకమని సిపిఎం మండల కన్వీనర్ ఆర్‌వి.సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్, సిపిఐఎంఎల్‌రెడ్‌స్టార్ నాయకులు డి.రంగనాథ్ అన్నారు. చింతలపూడి పట్టణంలో జిఒ1 రద్దు చేయాలని కోరుతూ, విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని, మోటార్లకు విద్యుత్ మీటర్లు వద్దంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పాతబస్టాండ్ నుండి బోసుబొమ్మ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా హక్కులను కాలరాస్తున్నారని, వాటిపై నిరసన తెలిపేందుకు వీలులేకుండా జిఒ1 తీసుకొచ్చారని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహా య కార్యదర్శి తొర్లపాటి బాబు, వజ్రం, ఎస్‌కె.జానీ, ఎస్‌కె.మస్తాన్, టి.రాజు, ఎం.లాజరు, కొవ్వూరు కృష్ణ, సిపిఎం నాయకులు సత్యనా రాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పాండురంగారావు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం

అథారిటీ సిఇఒ శివానందన్‌కుమార్

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి కావాలని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సిఇఒ శివానందన్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ స్పిల్‌వేపై జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఉన్న జలవనరులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తయ్యేందుకు తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిపిఎ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, చీఫ్ ఇంజినీర్ రాజేష్‌కుమార్, జలవనరుల శాఖ ఎస్ఇ నరసింహమూర్తి, మెఘా ఇంజినీరింగ్ సంస్థ సిజిఎం ఎం.ముద్దుకృష్ణ, జిఎం గంగాధర్, ఎజిఎం రాజేష్ పాల్గొన్నారు.

రెండో రోజు డయాఫ్రంవాల్ పరీక్షలు

పోలవరం ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధికారులు

పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్ సామర్థ్య పరీక్షలు గురువారం రెండోరోజు నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ బృందం కొనసాగించారు. పోలవరం ప్రాజెక్టు బృందం సిఇఒ శివానందన్‌కుమార్ నేతృత్వంలో ప్రాజెక్టు అథారిటీ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, చీఫ్ ఇంజినీర్ రాజేష్ కుమార్ బృందం, నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ఎల్ కపిల్ నేతృత్వంలో జియో ఫిజిక్స్ శాస్త్రవేత్తలు విపుల్ నగర్ ఎంకే పాండే, ఎంపీ సింగ్‌ల బృందం డయాఫ్రమ్ వాల్ ప్రాంతంలో రెండోరోజు డయాఫ్రంవాల్ సామర్థ్య పరీక్షలు స్వయంగా పరిశీలించారు. వారితో పాటు పోలవరం ప్రాజెక్టు ఎస్ఇ నరసింహమూర్తి, ఇఇలు మల్లికార్జునరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు జిల్లా కేంద్రం ఏలూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రశంసాపత్రాలు అందిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్



పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచి

నాడు-నేడు పనులు త్వరగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి - భీమడోలు

నాడు-నేడు పథకం కింద గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపిపి నెంబర్-2 ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని పొలసానిపల్లి గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసేన కోరారు. సర్పంచి విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎంఎల్‌ఎ వాసుబాబు గ్రామంలో అతి పురాతనమైన, ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన పాఠశాల భవన పునఃనిర్మాణానికి రూ.16 లక్షల నాడు-నేడు నిధులు మంజూరు చేశారు. నిర్మాణ పనులను గురువారం సర్పంచితో పాటు ఎంపిటిసి సభ్యులు అంబటి దేవి నాగేంద్రప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు భీమడోలు రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహనరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు పెన్నులు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు పొకనాటి సీతారామ్, మానికల గంగాధరరావు గురువారం ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు వారిద్దరిని అభినందించారు.

ఆటపాకలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కైకలూరు

మండలంలోని ఆటపాక-1 సచివాలయ పరిధిలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడవి వెంకటకృష్ణ మోహన్, జెడ్‌పిటిసి సభ్యులు కురెళ్ల బేబి, సర్పంచి తలారి మణి, ఎంపిడిఒ రామలింగేశ్వరరావు, సచివాలయ సహాయకులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - టి.నరసాపురం

టిడిపి పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోటలక్ష్మీనారాయణ తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా గురువారం మండలంలోని తిరుమలదేవిపేటలోని ఆయన ఇంటి వద్ద గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యదర్శిగా ఎంపిక కావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న రమేష్

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురంలో మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్‌లో మెరిట్ మార్కులు సాధించిన పలువురు విద్యార్థులకు అదే కాలేజీ మ్యాథ్స్ లెక్చరర్ టి.రమేష్ నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.వి.శ్రీనివాస్ అన్నారు. ఎంపిసి విద్యార్థి పి.నాగశివకుమార్ 100కి 910 మార్కులు సాధించినందుకు రూ.వెయ్యి, మ్యాథ్స్‌లో 75కి 75 మార్కులు సాధించినందుకు రూ.500, కె.హేమంత్ 470కి 433 మార్కులు సాధించినందుకు రూ.వెయ్యి, బాలకోటమణి 470కి 433 మార్కులు సాధించినందుకు రూ.500 ప్రోత్సాహకాలను అందించారు. కష్టపడి ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చని లెక్చరర్ రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.వెంకటేశ్వరరావు, సౌజన్య, హేమ, ఎరకనాయుడు, శ్రీకాంత్, కృష్ణమూర్తి, గంగ, దుర్గయ్య పాల్గొన్నారు. తొలుత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఎపిఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - చింతలపూడి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎపిఎఫ్ఆర్ఎస్ వ్యవస్థలో మున్సిపల్ పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా కో కన్వీనర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పారిశుధ్య కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల వాడకం తెలియని మున్సిపల్ కార్మికులు తమ అటెండెన్స్ పడుతుందో లేదోనని భయాందోళనలో ఉన్నారన్నారు. ఎపిఎఫ్ఆర్ఎస్‌ను మున్సిపల్ పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులకు సడలించి, పాత పద్ధతిలోనే మాన్యువల్ అటెండెన్స్ ప్రవేశపెట్టాలని డివిజన్ కార్యాలయాల ఎదుట తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, దుర్గమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని చింతలవల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలకు సిజంట మొక్కజొన్న కంపెనీ వారు 15 బెంచీలను అందించినట్లు ఆ కంపెనీ ఆర్గనైజర్ పెద్దిరెడ్డి రాంబాబు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా గణతంత్ర వేడుకలు

ఏలూరులో...

జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమానికి ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఛైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వై.డెబోరా, జి.జ్ఞానవేణి, సిహెచ్.అనూష, ఎ.ప్రియాంక, ఎ.సూర్యనారాయణ, కెవి.రమణ, యశోద పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ అధ్యక్షత వహించారు. తొలుత జనసేన పార్టీ నాయకులు రాఘవయ్య చౌదరి, మాజీ తహశీల్దార్ గుబ్బల నాగేశ్వరరావు, బిఆర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్డి అప్పలనాయుడు జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, పల్లి విజయ్, కోశాధికారి పైడి లక్ష్మణరావు, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు పాల్గొన్నారు.

భీమడోలు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీమడోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కనుమాల రామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిడిఒ రాఘవన్ పాల్గొన్నారు. భీమడోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ షంషుద్దీన్ జాతీయ, భీమడోలులో సర్పంచి సునీతమాన్‌సింగ్, పొలసానిపల్లిలో సర్పంచి షేక్ రహిమా బేగం హసేన, కోరుకొల్లులో సర్పంచి దాట్ల సుబ్బలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని కోరుకొల్లు సర్పంచి దాట్ల సుబ్బలక్ష్మి గ్రామ పరిధిలోని పదిమంది పేదలకు రూ.వెయ్యి వంతున నగదును అందించారు. గుండుగొలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీ మోహనకృష్ణ, భీమడోలులో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం తరపున సంఘ గౌరవాధ్యక్షులు పిల్లి బ్రహ్మారావు, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.ఏడుకొండలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

భీమడోలు కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని న్యాయమూర్తి రామాదిత్య గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ పరిరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ అడ్వకేట్ కాలి గంగరాజు న్యాయమూర్తి చేతుల మీదుగా జూనియర్ అడ్వకేట్లకు కానిస్టిట్యూషన్ పుస్తకాలను అందించారు.

గణపవరం : మండలంలో 25 పంచాయతీల వద్ద జాతీయ జెండాలు ఆయా గ్రామ సర్పంచులు ఆవిష్కరించారు. గణపవరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు జెండా ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కృష్ణస్వామి, సిఐ కార్యాలయం వద్ద సిఐ సుభాష్, గణపవరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు.

చింతలపూడి : చింతలపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ షకీలా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ మణికుమారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు ఆధ్వర్యంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఐటిడిపి నియోజకవర్గ కన్వీనర్ బోడా అవినాష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

జీలుగుమిల్లి : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జి.ఎలీషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కె.శ్రీనివాస్ జెండా వందనం స్వీకరించి వేడుకలు నిర్వహించారు. బర్రింకలపాడులోని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బుడితి పెద్దిరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దర్భగూడెం సచివాలయంలో సర్పంచి సున్నం ఉషారాణి ఆధ్వర్యంలో జెండా వందన వేడుకలు నిర్వహించారు.

ఆగిరిపల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు నూతన వస్త్రాలను అందించడం ఎంతో అభినందనీయమని ఆగిరిపల్లి గ్రామ సర్పంచి చౌటపల్లి లక్ష్మీవిక్టర్‌బాబు అన్నారు. ఆగిరిపల్లి ఏడో వార్డు సభ్యులు యండూరు ప్రణీత్ తమ తల్లిదండ్రులు యండూరు రామకృష్ణ జగన్మోహనరావు(జగ్గయ్య), కుమారి జ్ఞాపకార్థం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గ్రామ సర్పంచి, కార్యదర్శి బొల్లినేని ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎస్.గోపీనాథ్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలోని పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ చంటిబాబు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎఒ అబ్దుల్ సలాం, వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం రామకృష్ణ, సచివాలయం వద్ద సర్పంచి లక్ష్మీవిక్టర్‌బాబు, జెడ్‌పిహెచ్ స్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, బెత్లేహెం ఛారిటబుల్ ట్రస్టు వద్ద గైనకాలజిస్టు జెరూషాలు మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పలు గ్రామాల్లోని ఆయా సచివాల యాల వద్ద గ్రామ సర్పంచులు జెండా వందనం నిర్వహించారు.

చాట్రాయి : మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎన్.మురళీమోహన్ మాట్లాడారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.విశ్వనాథరావు, గ్రామ సచివాలయంలో సర్పంచి దామెర ఉష, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.ప్రతాప్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు.

ముదినేపల్లి : పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ షణ్ముఖసాయి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ పి.మల్లీశ్వరి, పాఠశాలల వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాలను ఆవిష్కరించారు. ముదినేపల్లి, కాకరవాడ, వడాలి, సింగరాయపాలెం, చేవూరు, శ్రీహరిపురం గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు నిమ్మగడ్డ కైకమ్మ, కాగిత రామారావు, మరీదు దుర్గశ్రీ, బోయిన విమల, వి.లక్ష్మి, పరసా విశ్వేశ్వరరావు జెండాలను ఆవిష్కరించారు.

చాట్రాయి : పోలవరం గ్రామ రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న పసుపులేటి తేజశేషకుమారి ఉత్తమ విఆర్‌ఒగా ఎంపికైంది. గురువారం నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. తేజ శేష కుమారిని తహశీల్దార్ సిహెచ్.విశ్వనాథరావు, పోలవరం పిఎసిఎస్ అధ్యక్షులు చెలికాని బాబ్జి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

బుట్టాయగూడెం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గాంధీ, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి రమణ, మండల పరిషత్ ఎఒ వెంకటలక్ష్మి, సర్పంచి తెల్లం వెంకాయ్యమ్మ, వైస్ ఎంపిపి కుక్కల వరలక్ష్మి గోపాల్, వెలుగు ఎపిఎం పద్మావతి, జెడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులు, పంచాయతీ సెక్రటరీ కిరణ్ పాల్గొన్నారు.

ముసునూరు : ముసునూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రాణి జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి సుబ్బారావు, పంచాయతీరాజ్ ఎఇ టివి.నరిసింహరావు, ఇఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ, ఎఒ కూచిపూడి సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ ఎస్. శ్రీనివాసరావు, జూ నియర్ అసిస్టెంట్ సన్నీరాజన్ పా ల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో త హశీల్దార్ దాసరి సుధ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం.కుటంబరావు, ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హెచ్.హాన్నమణి, ముసునూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు మానికల శ్రీ నివాసరావు ఆ ధ్వర్యంలో జెండా వందన కార్యక్రమాలు నిర్వహించారు.

ఆగిరిపల్లిలో...

మండలంలోని చెక్కపల్లి గ్రామ పరిధిలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రిన్సిపల్ మరీదు నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పంచ సప్తమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం నేర్పించి, సరస్వతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఉంగుటూరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి పోతురాజు జాతీయ జెండాను ఎగురువేశారు. రెవెన్యూ అధికారులు, రేషన్ డీలర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఉంగుటూరు టోల్‌ప్లాజా వద్ద మేనేజర్ ఇంతియాజ్, ఎన్‌హెచ్ కో-ఆర్డినేటర్ ఫణి, హైవే సిబ్బంది, రె స్క్యూ టీం సిబ్బంది జెండా ఎగురవేశారు.

కైకలూరు : మండలంలోని ఆటపాక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయంలో అడవి కృష్ణమోహన్, మార్కెట్ యార్డులో ఛైర్మన్ దండే పుష్పలత, సిఐ నాగరాజు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాల్లో జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తలారి మణి, అడవి వెంకట కృష్ణ మోహన్, ఎంపిటిసి సభ్యులు పట్టపు బాలమ్మ, తమ్మిశెట్టి లక్ష్మి, ఉప సర్పంచి బావిశెట్టి పాము పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ ఝాన్సీరాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ భవానీప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించగా ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి పాలకవర్గ సభ్యులు అంబేద్కర్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ బాల సురేష్ బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కిరణ్ జెండా ఆవిష్కరించారు. స్థానిక జెడ్‌పిహెచ్ బాలుర పాఠశాలలో నిర్వహించిన వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఎన్‌సిసి, స్కౌట్స్ విభాగం విద్యార్థులు నిర్వహించిన పెరేడ్ ప్రదర్శన ఆకర్షణీయంగా నిలిచింది. ప్రధానోపాధ్యాయులు గెడ జగ్గారావు జాతీయ జెండా ఆవిష్కరించారు.

పోలవరం : పోలవరం డిఎస్‌పి కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో, తహశీల్దార్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, పోలవరం, పట్టిసీమ, గూటాల, కొత్త పట్టిసీమ, వింజరం, జిల్లెల్ల గూడెం, ఎల్‌అండిపేట, ఇటుకలకోట, చేగొండపల్లి పంచాయతీల పరిధిలో సచివాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

నూజివీడు : పట్టణంలోని ఉప ఖజానా శాఖ కార్యాలయం వద్ద సహాయ ఖజానాధికారి పల్లవి ముప్పాళ్ల జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మార్తమ్మ, వెంకటేశ్వరమ్మ, శ్రీదేవి, వెంకట్, జోసఫ్, మహేష్ పాల్గొన్నారు. నూజివీడు ఎర్రకోటపై డిఎస్‌పి అశోక్‌కుమార్‌గౌడ్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర వేడుకలను ప్రతి భారతీయుడు ఘనంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవానికి నిజమైన అర్థాన్ని విద్యార్థులకు ఈ సందర్భంగా డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ వివరించారు. నూజివీడు రూరల్ సర్కిల్ కార్యాలయంలో రూరల్ సిఐ రాజులపాటి అంకబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ ఎంవివిఎస్‌ఎన్.మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెవెంత్ డే అడ్వెంటిస్ట్ (ఎస్‌డిఎ) విద్యాసంస్థ ఆవరణలో నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ పరిధిలోని కుమార్ సిబిఎస్‌ఇ పాఠశాలలో ప్రిన్సిపల్ పివి.కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని కోనేరు పేటలో ఉన్న త్రివిధ పాఠశాలలో పాఠశాల అధినేత సబినేని శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

టి.నరసాపురం : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జెవి.సుబ్బారావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఎన్‌టి. స్వామి, పోలీస్‌స్టేషన్, గ్రంథాలయంలో ఎస్ఐ కె.సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్ఐ కె.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు 60 అడుగుల జాతీయ పతాకంతో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.లక్ష్మి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కలిదిండి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. సర్పంచులు మసిముక్కు మారుతీ ప్రసన్న వెంకటేశ్వరరావు, బత్తిన ఉమామహేశ్వరరావు, ఎంఇఒ కొల్లాటి నరేష్ కుమార్, ఎంపిటిసి సభ్యులు నీలి సుమన్, చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జక్కుల మహేష్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు దాస్, మాజీ సైనికుల సొసైటీ మాజీ అధ్యక్షులు కె.విక్టర్ బాబు, నాయకులు కందుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన రోటరీ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ 8 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. గురువారం జరిగిన ఫైనల్ పోటీల్లో విజేతగా జై బాలయ్య జట్టు, రెండో విజేతగా అజయ్ మిసైల్ జట్టులు నిలిచాయని రోటరీ అధ్యక్షులు దాకారపు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో విశేష ప్రాచుర్యం పొందిన క్రికెట్ క్రీడలో బెట్టింగ్ విష సంస్కృతిని నియంత్రించే ప్రయత్నంలో భాగంగా మైదానంలో క్రీడే ముద్దు బెట్టింగ్ వద్దు అనే సామాజికస్ఫూర్తి సందేశంతో రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షులు దాకారపు కృష్ణ సారథ్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జనవరి 21 తేది స్థానిక చత్రపతి శివాజీ త్రిశత జయంతి కళాశాల ప్రాంగణంలో రోటరీ ప్రారంభించిన సూపర్ 8 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. రోటరీ ద్వారా టోర్నమెంట్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ క్రమంలో ప్రథమ స్థానం పొందిన జై బాలయ్య జట్టుకు సాయిబాలాజీ గ్రాండ్ హౌసింగ్ వారిచే రూ.50 వేలు, రెండో స్థానం పొందిన అజయ్ మిసైల్ జట్టుకు శెట్టి జ్యూయలర్స్, వంటగది సంయుక్తంగా రూ.30 వేలు, మూడో స్థానంలో నిలిచిన ఫ్రెండ్స్ ఎలెవెన్ జట్టుకు మదుపు చిట్ ఫండ్స్ వారిచే రూ.20 వేలు నగదు బహుమతులను అందించామని తెలిపారు. అలాగే శ్రీమద్ది ఆంజనేయ మార్క్స్ లిమిటెడ్ జ్ఞాపికలు అందించారు. స్థానిక విఎస్ షోరూమ్ నుంచి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సీరీస్‌లకు చెరో రూ.5 వేలు, శక్తి బామ్ నుంచి అతిథులకు ఆత్మీయ బహుమతి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి వూడా రాంగోపాల్(గోపీ) స్థానిక ప్రముఖులు జెడ్‌పిటిసి సభ్యులు పొల్నాటి బాబ్జీ, పిపిఎన్.చంద్రరావు, వందనపు వెంకటేశ్వరరావు, సాయి బాల పద్మ, రావూరి కృష్ణ, పెనుమర్తి రాంకుమార్, కొప్పాక శ్రీనివాసరావు, బండారు గంగా సురేష్ పాల్గొన్నారు.

పలువురికి ప్రశంసా పత్రాలు



ప్రశాంసాపత్రం అందుకుంటున్న టిఎన్. స్నేహన్

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

రక్తహీనత వల్ల ఆరోగ్యం పాడవుతుందని, చిన్నతనంలోనే బాల్య వివాహమనే మహమ్మారి బారిన పడితే భవిష్యత్ నాశనమవుతుందని జిల్లా వ్యాప్తంగా 814 అవగాహన కార్యక్రమాలు జిల్లా సచివాలయాల శాఖ నిర్వహించింది. ఆ శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం (ఎస్‌బిసిసి) జిల్లా కో-ఆర్డినేటర్ టిఎన్.స్నేహన్ చేసిన కృషిని జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ గుర్తించారు. ఆ మేరకు భారత గణతంత్ర దినోత్సవం రోజైన గురువారం స్నేహన్‌కు అవార్డు ప్రశంశాపత్రం అందించారు.

భీమడోలు : భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు ఉన్నత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించినందుకు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ పంచాయతీని అదనపు ఆదాయ వనరుగా మార్చేందుకు కృషి చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్.ఠాగూర్ జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శికి ప్రశంసాపత్రాన్ని అందించారు. దుద్దేపూడి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఒకే ప్రదేశంలో నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని దానం చేసిన గ్రామ సర్పంచి నీలం శ్రీనివాసరావు, సుజాత దంపతులను ఉత్తమ దాతలుగా గుర్తించి జిల్లా కలెక్టర్ సత్కరించారు. ప్రశంసా పత్రాన్ని అందించారు. వీరు తమ బంధువులు నీలం బాపన్న, సావిత్రమ్మ జ్ఞాపకార్థం 25 సెంట్ల స్థలాన్ని దానం చేశారు. ఇదే క్రమంలో అందించిన ఉత్తమ సేవలకు భీమడోలు సిఐ వి.వెంకటేశ్వరరావును సత్కరించారు. వీరందరిని డిపిఒ మల్లికార్జునరావు, ఎంపిడిఒ రాఘవన్, భీమడోలు గ్రామ సర్పంచి పి.సునీతమాన్‌సింగ్, జెడ్‌పిటిసి సభ్యులు టి.భవానిరంగా, దుద్దేపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్రావు అభినందించారు.

గణపవరం : గణపవరం మండల ఎఒ వై.ప్రసాద్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారిగా ఆయన అవార్డు అందుకోవడం ఇది రెండోసారి. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తాను చేస్తున్న కృషికి ప్రభుత్వం తనకు ఉత్తమ అవార్డు అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రసాద్‌ను మండల ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

చింతలపూడి : తహశీల్దార్ కృష్ణజ్యోతి, చింతలపూడి సిఐ మల్లేశ్వరావు, యర్రగుంటపల్లి డిజిటల్ అసిస్టెంట్ పోలీస్ కానిస్టేబుల్ అశోక్, డిప్యూటీ తహశీల్దార్ స్రవంతి ప్రశంస పత్రాలు అందుకున్నారు.

ఉత్తమ ఎంపిడిఒగా జ్యోతిర్మయి

గణపవరం : గణపవరం ఎంపిడిఒ జి.జ్యోతిర్మయికి ఉత్తమ ఎంపిడిఒగా అవార్డు లభించింది. గురువారం ఏలూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను మండలంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అభినందించారు.

ఉంగుటూరు : ఉంగుటూరు తహశీల్దార్ ఎవి.రమణరావు, ఎన్నికల డిటి కిరణ్మయి, సివిల్ సప్లై టిటి శేఖర్‌బాబు, నారాయణపురం పంచాయతీ కార్యదర్శి జువ్వాది నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులమీదుగా ప్రసంశాపత్రాలను అందుకున్నారు.

జీలుగుమిల్లి : మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.మంగతాయారు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అవార్డు అందుకున్న ఆమెను మండల వ్యాప్తంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

భీమడోలు సర్పంచి దంపతులను సత్కరిస్తున్న కలెక్టర్

ముదినేపల్లి : ముదినేపల్లి మండల ఎంపిడిఒ పి.మల్లీశ్వరి జిల్లా ఉత్తమ ఎంపిడిఒగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులు మీదుగా గురువారం అవార్డు అందుతున్నారు. మల్లీశ్వరిని ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు, ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపిలు సునీత, రాధా, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు.

'లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలి'

ప్రజాశక్తి - కైకలూరు

లోకేష్ పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోందని మాజీ ఎంఎల్‌ఎ జయమంగళ వెంకటరమణ తెలిపారు. మండలంలోని ఆటపాక టిడిపి కార్యాలయం నుంచి ఏలూరు రోడ్డు వరకు మోటారు సైకిల్ ర్యాలీ చేశారు. యువ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ ఆటపాక, మాగంటి సెంటర్, తాలూకా సెంటర్ మీదుగా ఏలూరు రోడ్డు వరకు చేశారు. జగజ్జీవన్, అంబేద్కర్, ఎన్‌టిఆ ర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు, నియోజకవర్గ నాయకులు, ఎంపిటిసి మాజీ సభ్యులు, మాజీ సర్పంచులు, పార్టీ మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం టి.నరసాపురంలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు నాలుగు వేల కిలోమీటర్లు సాగుతోందని ఆయన తెలిపారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి మోహన్‌రావు, జోనుబోయిన సోంబాబు, కాల్నీడి రాంబాబు, అనుమోలు సంధ్యారాణి శ్రీనివాసరావు, చిలకా బాలయ్య, కాల్నీడి వెంకటరత్నం, సందేపూడి సాయి, భద్రం పాల్గొన్నారు.